క్లుప్తంగా

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా



మాట్లాడుతున్న డీఈ నాగేశ్వరరావు

ముదిగొండ: వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ఉద్యోగులు సిద్ధం కావాలని ఖమ్మం రూరల్ డీఈ(ఆపరేషన్స్) నాగేశ్వరరావు సూచించారు. ముదిగొండ సబ్ డివిజన్‌లోని పలు సెక్షన్లను సోమవారం తనిఖీ చేసిన సిబ్బందితో సమావేశమయ్యారు. సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, తద్వారా మెరుగైన సరఫరా చేయొచ్చని తెలిపారు. ముదిగొండ ఏడీఈ రామకృష్ణ, ఏఈలు ఎం.శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

ఏన్కూరు: మండలంలోని నాచారం సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఏఈ ఉమాకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేడేపల్లి ఫీడర్ మరమ్మతుల కారణంగా మేడేపల్లి, కాలనినాచారం గ్రామాలకు ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుష్టువ్యాధిపై అవగాహన

ముదిగొండ: జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా ముదిగొండలో వైద్యసిబ్బంది అవగాహనర్యాలీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి అరుణాదేవి మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్యసిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మధుసూదన్‌రావు, స్టాఫ్‌నర్స్ కుమారి, సూపర్‌వైజర్ లత, ఫార్మసిస్ట్ సత్యావతి, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి గ్లకోమా వ్యాధిపై..



అవగాహన కల్పిస్తున్న నేత్ర వైద్యాధికారి సీతారామారావు

సత్తుపల్లి: కళ్లకు సోకే గ్లకోమా వ్యాధిపై అవగాహన అవసరమని ఈ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించవని నేత్ర వైద్యులు సీతారామారావు, వెంగళరావు తెలిపారు. సత్తుపల్లిలోని జూపల్లి సీతారామ కంటి వైద్యశాల, ఎన్‌టాడ్ కంపెనీ ఆధ్వర్యాన సోమవారం గ్లకోమా వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు గంగ్ర సోమిరెడ్డి, దొడ్డా కృష్ణయ్య, రాజా, సాంబశివ గుప్తా, గోపాలరావు, రత్నరాజు, విజయసారధిరెడ్డి, ఫార్మా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు..

సత్తుపల్లిరూరల్: పదో తరగతి విద్యార్థులు పరీక్షలపై ఒత్తిడికి గురికావొద్దని, మానసికంగా ధైర్యంగా ఉండాలని హైదరాబాద్ మానసిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ రాగిణి తెలిపారు. సోమవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక స్థితి బాగుండాలని, అప్పుడే మైండ్ చురుగ్గా పనిచేసి మంచి మార్కులు సాధిస్తారన్నారు. పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం, తగిన విశ్రాంతి అవసరమన్నారు.

డిగ్రీ విద్యార్థులకు 'మధ్యాహ్న భోజనం'

సత్తుపల్లి: జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డేస్కాలర్స్ సుమారు 100మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కళాశాల స్టాఫ్ క్లబ్, సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ మట్టా దయానంద్ సహకారంతో 30 రోజుల పాటు అందించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి అన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్‌క్లబ్, పురప్రముఖుల సహకారం ఉంటుందన్నారు. దీని ప్రధాన ఉద్దేశం డే స్కాలర్స్‌కు సాయంత్రం స్టడీ అవర్స్‌లో వారికి భోజన వసతి కల్పించడమేనన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు సోమిరెడ్డి, రమేష్, ప్రభాకర్, విజయ సారధి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీలకు మొండిచేయి

కారేపల్లి: సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను మైదాన ప్రాంతాలకు తరలించి.. భద్రాచలం, పినపాక, ఇల్లెందు ఆదివాసీ నియోజకవర్గాలకు అన్యాయం చేశారని తెలంగాణ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కారేపల్లిలో నిర్వహించిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్‌తో ఏజెన్సీ ప్రాంతాలైన భద్రాచలం, పినపాక, ఇల్లెందు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందుతుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. మైదాన ప్రాంతాలైన సత్తుపల్లి, మధిర ప్రాంతాలకు నీళ్ల తరలించుకుపోయారన్నారు. ఈ సమావేశంలో నాయకులు శివరాం, కరుణ, సీతారాములు పాల్గొన్నారు.

విలీనమెప్పుడో..?

- మున్సిపాలిటీలో చోటు దక్కని కొమ్మేపల్లి పునరావాస కాలనీ
- పరిధి మున్సిపల్‌లోనే ఉన్నా ఓట్లు మాత్రం జీపీలో..
- సమస్యలు తీర్చి విలీనం చేయాలని విన్నపాలు



కొమ్మేపల్లి పునరావాస కాలనీ వ్యూ

సత్తుపల్లి: కొమ్మేపల్లి పునరావాస కాలనీ ఏర్పడి ఐదేళ్లు కావొస్తుంది.. అయినా ఇప్పటి వరకు మున్సిపాలిటీలో విలీనం చేయకపోవటంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. పునరావాస కాలనీ పరిధి సత్తుపల్లి మున్సిపాలిటీలోనే ఉన్నా విలీనం జరగక ఓటు హక్కు కిష్టారం పంచాయతీలో వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కాలనీలో 160 ఇళ్లు, 600 మంది జనాభా, 440మంది ఓటర్లు ఉన్నారు. సింగరేణి ఓపెన్‌కాస్టు విస్తరణలో భాగంగా కిష్టారం పంచాయతీ పరిధి కొమ్మేపల్లి రెవెన్యూ గ్రామ భూ భాగాన్ని సేకరించారు. ఆపై 229 మందికి సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట రెవెన్యూలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేశారు. వీటన్నింటినీసిం గరేణి సంస్థ కాంట్రాక్ట్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్నా, మున్సిపాలిటీ విలీనం చేయకపోవడంతో ఇతర సమస్యలు పరిష్కారం కావడం లేదు.

సమస్యలు తీరిస్తేనే..

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇంకో 32మంది పరి హారం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వీరిలో 12మందికి ఇచ్చేందుకు అధికారులు అంగీకరించినా కార్యరూపం దాల్చలేదు.

2014 ఇంటింటి సర్వేలో 229 ఇళ్లు మాత్రమే ఉన్నాయని అధికారులు చెబుతుండగా.. 2018లో స్వాధీనం చేసుకునేటప్పటికీ 18ఏళ్లు నిండిన వారు 20మంది ఉండగా మరో 12మందికి అర్హత ఉన్నా అధికారుల తప్పిదాలతో పరిహారం అందలేదని బాధితులు వాపోతున్నారు. ఇకపోతే హిందూ, ముస్లింలకు విడివిడిగా శ్మశానవాటికలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేపట్టలేదు. ఇటీవలే మందిరం, మసీదు, చర్చిల నిర్మాణాలకు శంకుస్థాపనలు మాత్రం చేశారు.

మున్సిపాలిటీ ఆదాయానికి గండి..

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొమ్మేపల్లి పునరావాస కాలనీ ఉన్నా.. సింగరేణి యాజమాన్యం పూర్తి స్థాయిలో అప్పగించలేదు. దీంతో పన్నులు వసూలు చేయలేక ఐదేళ్ల నుంచి మున్సిపాలిటీ ఆదాయాన్ని కోల్పోతోంది. అలాగే, కొమ్మేపల్లి వాసులకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులకు అధికారికంగా సత్తుపల్లి మున్సిపాలిటీ అందించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మళ్లీ మునపటి మాదిరిగానే అన్ని పనులకు ఐదు కి.మీ. దూరాన ఉన్న కిష్టారం పంచాయతీకి భూనిర్వాసితులు వెళ్లాల్సి వస్తోంది.

మాకు పరిహారం రావాలి..



ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ. 12.61 లక్షలు ఇస్తామని చెప్పి కేవలం రూ. 7.61 లక్షలే ఇచ్చారు. పెండింగ్ డబ్బులు అడుగుతుంటే ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటే వస్తున్నారు. మాకు పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చే బాధ్యత సింగరేణిదే.

– ఎస్‌కె షఫీ, భూ నిర్వాసితుడు, కొమ్మేపల్లి

సమస్యలు పెండింగ్ ఉన్నాయి..



కొమ్మేపల్లి కాలనీ ఏర్పడి ఐదేళ్లు కావస్తున్నా సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఎమ్మెల్యే మట్టా రాగమయి చొరవతో ఇటీవలే మందిరం, మసీదు, చర్చిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

– ఎస్‌కె బాజీ, భూ నిర్వాసితుడు, కొమ్మేపల్లి

రైతు సభలను జయప్రదం చేయండి



వైరా: మాట్లాడుతున్న రామకోటయ్య

వైరా/ఏన్కూరు/చింతకాని: ఈ నెల 20 న వైరాలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు అడపా రామకోటయ్య, రాష్ట్ర జిల్లా కోశాధికారి కూచిపూడి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రం తెలిపారు. ఈ సదర్భంగా సోమవారం వైరాలోని కొండా రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, చింతకానిలోని సీపీఐ కార్యాలయంలో, ఏన్కూరు విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. పంటరుణమాఫీ అసంపూర్తిగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చేసామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే మక్కలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, వెంకటేశ్వర్లు, గోపాలరావు, కృష్ణ, నరసింహారావు, ముత్తయ్య, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంగళరావు, వెంకటనర్సయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వైరా, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామ్‌జీ మాట్లాడుతూ.. పాడి అభివృద్ధిని పెంచుకోవాలని, గోపాలమిత్రల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గోపాలమిత్రల సూపర్‌వైజర్లు రాగిణి, శంకరయ్య, వెంకటేశ్వరరావు, వీఎల్‌ఓ,గోపాలమిత్రలు పాల్గొన్నారు.

మిస్ట్‌లో ప్రాంగణ నియామకాలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన స్కిల్ ఇన్‌టర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యాన సోమవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో 22మంది విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కొరికి రూ. 5.2 లక్షల వార్షిక వేతనానికి ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. విద్యార్థులను అడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, కోఆర్డినేటర్ రామచంద్రరావు, రాఘవరాజు అభినందనలు తెలిపారు.

వీవోఏల నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు: కల్లూరు మండల వీవోఏల నూతన కమిటీ (ఏఐటీయూసీ) ఎన్నిక సోమవారం జరిగింది. వీవోఏల జిల్లా కన్వీనర్ వేము నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో.. గౌరవ అధ్యక్షుడిగా వేము రాంబాబు, మండల అధ్యక్షురాలిగా జొన్నలగడ్డ కుమారి, కార్యదర్శిగా ఉబ్బన రమాదేవి, ఉపాధ్యక్షురాలిగా కృష్ణవేణి, సహాయ కార్యదర్శిగా వెంకట్రావమ్మ, కోశాధికారిగా జ్యోతితో పాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నియామకమైన మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావును సోమవారం రాత్రి మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ ప్రతాపరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణలతో పాటు పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పూర్ణచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ఓబయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ ఆదర్శ, గ్లోబల్ హైస్కూల్‌లోని పది చదువుతున్న విద్యార్థులకు ఎన్నారై శివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించటం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ఉత్తమ ర్యాంక్‌లను సాధిస్తున్నారని తెలిపారు. దీంతో దాతను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, శ్రీ ఆదర్శ, గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్లు కిరణ్, దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

కారేపల్లి: చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు భూక్యా వీరన్న కారేపల్లి కస్తూర్బాగాంధీ, గేటుకారేపల్లి ఆశ్రమ పాఠశాల, గేటుకారేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పది చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామిట్రీ బాక్స్‌లను సోమవారం అందించారు. కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ ఎస్‌ఓ ఝాన్సీసౌజన్య, హెచ్ఎం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.90వేలు ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

కల్లూరు: కల్లూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందర్‌రావు చేతుల మీదగా రూ.90 వేలు ఆర్థిక సాయం అందించారు. పట్టణానికి చెందిన ఇమ్మడిశెట్టి మురళి ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు శ్రీనివాసరావు, నగేష్, సీతారామారావు, పుల్లారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

పెనుబల్లి: హోప్ మినిస్టరీ సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని 50మంది మహిళలకు సోమవారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. హోప్ మినిస్టరీ ద్వారా అందజేస్తున్న ఈ కుట్టుమిషన్లను పాస్టర్ల సంఘం రాష్ట్ర నాయకుడు అలవాల కరుణాకర్, స్థానిక పాస్టర్ వేణుపాల్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టుమిషన్లు అందించారు. రానున్న రోజుల్లో మరో 50మంది మహిళలకు కూడా మిషన్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గడ్డం సామ్యూల్ జాషువా, పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు బీరెల్లి వరప్రసాద్, ఉపాధ్యక్షులు సుధీర్‌బాబు, కార్యదర్శి ప్రశాంత్ బాబు, కోశాధికారి రాజా పాల్గొన్నారు.

భగవద్గీతపై అవగాహన

మధిర: దెందుకూరు హైస్కూల్ విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆదిమూలం గోవర్ధన్ సోమవారం భగవద్గీతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యార్థులకు భగవద్గీతలో ఉన్న శ్లోకాలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. నేటి కాలంలో పురాణాలు, భక్తి గీతాలు, నీతి పద్యాలు, నీతి కథలు వంటివి అంతరించిపోతున్న తరుణంలో వాటిని వెలికి తీసి సమాజంలో పిల్లలకు అందించి మన సంస్కృతిని కాపాడుకోవాలన్నారు. వేసవిలో కూడా అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం ఉపాధ్యాయులు గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించారు.

భగవద్గీత పోటీల్లో బంగారు పతకం..

వైరా: ఇటీవల మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ, పారాయణం పోటీల్లో వైరాకు చెందిన ప్రముఖ వ్యాపారి రాయల నారాయణరావు సతీమణి రాయపూడి ఉష బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా సోమవారం వైరాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్, దారా వెంకటకృష్ణ, నాయకులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న స్థానిక ద్వారకాపురి కాలనీకి చెందిన నడ్డి ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కరాటే నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కుమిటీ విభాగంలో ప్రతిభ చూపాడు. దీంతో విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ గోపి, కరాటే మాస్టర్ పిచ్చయ్య అభినందనలు తెలిపారు.

భరత నాట్యంలో చిన్నారి..

తల్లాడ: భరత నాట్యంలో అద్భుత ప్రదర్శన కనబర్చి తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన చిన్నారి లిఖిత సాయిశ్రీ ఉత్తమ అవార్డు అందుకుంది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి విశ్వనామ సంవత్సరం సందర్భంగా ఉగాది బాల పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. లిఖిత సాయిశ్రీ భరత నాట్యంలో పాల్గొని ప్రతిభ కనబర్చగా.. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఉగాది బాల పురస్కార్ అవార్డు అందుకున్నది.

శంకుస్థాపన

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామ సమీపంలో ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారి పక్కన నిర్మిస్తున్న లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నూతన భవనానికి అసోసియేషన్ అధ్యక్షుడు రామసహాయం నరేశ్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగ సూరారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్, సంయుక్త కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి రామచంద్ర, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన పలువురి వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ. 2.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు.

మండలిలో ఉపాధ్యాయ వాణి వినిపిస్తా..



మధిర : శ్రీపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, యూనియన్ బాధ్యులు

మధిర/ ఎర్రుపాలెం/ సత్తుపల్లిటౌన్/ పెనుబల్లి: ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పింగిళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలోని మధిర, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లిలో సోమవారం ఆయన పర్యటించగా పీఆర్‌టీయూ ఆధ్వర్యాన సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన గెలుపునకు కృషిచేసిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు, పీఆర్టీయూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని చెప్పారు. సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ అమలుతో పాటు గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలోని ఉపాధ్యాయ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆయన ఆకాంక్షించారు. కాగా, ఎమ్మెల్సీ ఎర్రుపాలెం మండలం జమలాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పూజలు చేయగా, పెనుబల్లి మండలం టేకులపల్లిలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు హాల్‌టికెట్లు, ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్.రంగారావు, ఎంఈఓలు ప్రభాకర్, మురళీమోహన్‌తో పాటు యూనియన్ బాధ్యులు, ఉపాధ్యాయులు మోత్కూరు మధు, ఆర్.బ్రహ్మారెడ్డి, పుట్లూరు వెంకటేశ్వరరెడ్డి, డి.వెంకటేశ్వరరావు, ఎస్.కే.మదార్, తూమాటి కృష్ణారెడ్డి, బొగ్గుల మదన్‌మోహన్‌రెడ్డి, మారపాక బాబురావు, జంగా గురునాథరెడ్డి, శెట్టిపల్లి సంగిరెడ్డి, వెల్లంకి నాగరాజు, చెన్నకేశవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదనాచారి, రవీందర్‌రెడ్డి, మధు, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో..



కారేపల్లిలో స్త్రీ టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం రాత్రి కారేపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో గ్రామ సమాఖ్య సభ్యురాలు కంచి నాగలక్ష్మి ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, నాయకులు ఐలయ్య యాదవ్, టోనీవీరప్రతాప్, తిరుపతిరావు, భీముడు, హీరాలాల్, ఉపేందర్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: తల్లాడ పంచాయతీ స్థలంలో ఇందిరా స్త్రీ టీ క్యాంటిన్‌ను ఏర్పాటు చేయగా.. తహసీల్దార్ సురేష్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. చిరు వ్యాపారులకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏపీఎం అశోకరాణి, ఏపీఓ కోటయ్య, ఎస్‌బీఐ, యూనియన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు ఫణికుమార్, రాజశేఖర్‌రెడ్డి, వీరన్న, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట..

చింతకాని: చింతకాని తహసీల్ వద్ద ఏర్పాటు చేసిన పానుగోటి భారతమ్మకు చెందిన ఇందిరా మహిళా శక్తి టీ స్టాల్‌ను సోమవారం తహసీల్దార్ కూరపాటి అనంతరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ జానివియా, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు అనురాధ, నరేందర్‌రెడ్డి, వాసవి, భాస్కర్, మమత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సాగర్ జలాలు అందించాలి



మాట్లాడుతున్న మధిర ఏడీఏ విజయ్ చంద్ర

చింతకాని: కాలువ చివరి భూములకు సాగర్ జలాలు అందించాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకుడు స్వర్ణ విజయ్ చంద్ర.. ఎన్నెస్పీ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని కొదుమూరు, లచ్చగూడెం, రాఘవాపురం , బస్వాపురం గ్రామాల్లోని సాగర్ ఆయకట్టు పరిధిలోని పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. వారబందీ పద్ధతిలో విడుదల చేస్తున్న సాగర్ జలాలను రైతులు సక్రమంగా పంట వినియోగించుకోవాలన్నారు. కాలువల ఎగువన ఉన్న రైతులు చివరి భూములకు నీరువెళ్లాలా చూడాలన్నారు. పంటలకు ఇంకా ఎన్ని నీటి తడులు అవసరమవుతాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. దీంతో రైతులు.. కాలువలో చెత్తను తొలగించడంతో పాటు ఇరువైపులా కాంక్రీటు స్లాబ్ వేస్తే నీటి ప్రవాహం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరక్టర్ గోవిందరావు, వ్యవసాయ విస్తరణాధికారులు రాము, అయేషా ఫాతిమా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బందులు రావొద్దు..



వైరా: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

వైరా/తల్లాడ: మండలంలో సాగునీటికి ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్లు కేవీ శ్రీనివాస్, సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం వైరా, తల్లాడ స్థానిక తహసీల్‌లో నిర్వహించిన మండలస్థాయి అధికారుల సమావేశంలో వారు మాట్లాడారు. వైరా రిజర్వాయర్ చివరి ఆయకట్టు భూములకు సైతం నీరందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా తల్లాడలోని మేజర్, మైనర్ కింద సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, ఏఈలు మయాన్ మంజుఖాన్, ఎండి. తాజుద్దీన్, ఎంపీడీఓలు సురేష్‌బాబు, సరస్వతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

తహసీల్దార్‌కు

తల్లాడ: తల్లాడలో సోమవారం జరిగిన ప్రజావాణిలో మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ సురేస్‌కుమార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెంకటరామారావు, సాయించంద్, నాగేశ్వరరావు, రవితేజ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలని కోరుతూ..

తల్లాడ: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ.. సోమవారం తల్లాడ తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు భారతి, రమేష్, సీపీఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ఐద్వా నాయకురాలు ఫకీరమ్మ పాల్గొన్నారు.

సాగర్ నీటిని అందించాలని..



డీఈకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తల్లాడ: సాగర్ జలాలు సరఫరా చేసి పంటలను కాపాడాలని సోమవారం ఇరిగేషన్ శాఖా తల్లాడ డీఈ శ్రీనివాసరావుకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రామలింగేశ్వరరావు, కృష్ణయ్య, భవాని, వెంకటనరసయ్య పాల్గొన్నారు.

సింగరేణి తహసీల్దార్‌కు

కారేపల్లి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుటుంబ సర్వేకు సంబంధించి.. ఎన్యూమరేటర్లకు రెమ్యునరేషన్ విడుదల చేయాలని కోరుతూ.. టీజీ టీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సింగరేణి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీజీ టీటీఎఫ్ నాయకుడు వీరూనాయక్, రాంకోటి, శివనాయక్, సక్రియ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

కల్లూరు: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఖ్యాతికి గుర్తుగా ఉన్న పొట్టి శ్రీరాములు తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం పేరును అలాగే కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. ఆర్డీఓ రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమం ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చందర్‌రావు, మండల, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, నగేష్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని..



ఎంపీఓ ఉపేంద్రయ్యకు వినతిపత్రం అందిస్తున్న వర్కర్లు

పెనుబల్లి: పెనుబల్లి పంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లను రెగ్యులర్ చేసి, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీవెన్స్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. 18 నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న తమను ఆదుకోవాలని కోరుతూ.. ఎంపీడీఓ అన్నపూర్ణ, తహసీల్దార్ సుధీర్, ఎంపీఓ ఉపేంద్రయ్య లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పెనుబల్లి పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు అశోక్, రాంబాబు, మారేశ్వరరావు, అప్పమ్మ, లక్ష్మీ తదితరులు ఉన్నారు.